RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...
VASTHAVA TELANGANA NEWS PAPER

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్
వాస్తవ తెలంగాణ
జిల్లా వారిగా పని చేయుటకు
స్టాఫ్ రిపోర్టర్స్
కెమెరా మెన్స్
డివిజన్ రిపోర్టర్స్
మండల్ రిపోర్టర్స్
మార్కెటింగ్ ఎక్సిక్యూటివ్స్ కావలెను
C2 తెలంగాణ
8499902850
SRI VENKATASAI MEDIA COMMUNICATIONS

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 252 పేజీలు : 6 వెల: రూ : 2 శుక్రవారం ,26 - జనవరి 2024

# లోక్‌సభ ఎన్నికల

## శంఖారావం పూరించిన ప్రధాని మోదీ



లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించారు ప్రధాని నరేంద్ర మోదీ. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ సభలో పాల్గొన్న మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లతో బీజేపీ యువమోర్చా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. టార్గెట్ హ్యాట్రిక్.. లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించిన ప్రధాని మోదీ లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించారు ప్రధాని నరేంద్ర మోదీ. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ సభలో పాల్గొన్న మోదీ విపక్షాలపై విరుచుకుపడ్డారు. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లతో బీజేపీ యువమోర్చా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ 2024 పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ లోని బులంద్‌షహర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను మోదీ ప్రారంభించారు. రూ. 20 వేల కోట్ల అభివృద్ధి పనులను ప్రధాని ప్రారంభించారు. అయోధ్య రామాలయం ప్రాణప్రతిష్ఠ జరిగిన మూడు రోజులకే మోదీ యూపీలో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. తూర్పు యుపిలోని వారణాసి లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, కొత్తగా నిర్మించిన అయోధ్య ఆలయంలో రామ్ లల్లా యొక్క పవిత్రోత్సవం జరిగిన కొద్ది రోజుల తర్వాత, జనవరి 25 న బులంద్‌షహర్‌లో ప్రధాని తన ప్రచారాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్ 80 ఎంపీ సీట్లు ఉన్నాయి. ఈసారి కూడా అత్యధిక సీట్లపై గురిపెట్టింది బీజేపీ. అందుకే ఉత్తరప్రదేశ్‌లో ఎన్నికల ప్రచార బాధ్యతలపై తను భుజాలపై వేసుకున్నారు మోదీ. మరోసారి దేశంలో మోదీ సర్కార్ ఖాయమన్నారు యూపీ సీఎం యోగి. గతంలో యూపీని పాలించిన రాజకీయ పార్టీలు ప్రజాసంక్షేమంపై దృష్టి పెట్టలేదన్నారు మోదీ. డబుల్ ఇంజన్ సర్కార్ తోనే దేశంలో అత్యధిక జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్ అభివృద్ధి సాధ్యమన్నారు. యూపీ అభివృద్ధి కోసమే తాను వారణాసి నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నట్టు తెలిపారు. చాలాకాలం యూపీని పాలించిన వాళ్లు రాజులలాగా ప్రవర్తించారు. ప్రజలను విభజించి పాలించారు. అధికారం కోసం దిగజారారు. వాళ్ల కారణంగా యూపీలో చాలా తరాలు బాధపడ్డాయన్నారు మోదీ. జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా కొత్త ఓటర్లతో బీజేపీ యువమోర్చా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. దేశంలో 5800 ప్రాంతాల్లో నిర్వహించిన ఈ సదస్సులో సుమారు 30 లక్షల మంది కొత్త ఓటర్లు పాల్గొన్నారు. వర్చువల్‌గా ప్రధాని మోదీ వీరితో మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ మ్యానిఫెస్టో రూపకల్పన కోసం యువత తమ సూచనలను తన నమో యాప్‌కు పంపించాలని ప్రధాని కోరారు. మంచి సూచనలు చేసిన వారిని తాను వ్యక్తిగతంగా కలుస్తానని మోదీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా పాల్గొన్నారు. ఇక లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి సంబంధించిన పాటను ప్రధాని మోదీ సమక్షంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విడుదల చేశారు. హిందీలో రూపొందించిన ఈ పాట కలలుకాదు వాస్తవాలు సిద్ధిస్తున్నాయని, అందుకే ప్రజలు మోదీని ఎన్నుకుంటున్నారంటూ సాగుతుంది. 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఆ పార్టీ మరోసారి మోదీ ప్రభుత్వం అనే నినాదాన్ని విడుదల చేసింది. దీన్ని అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ విడుదల చేశారు. జాతీయ భద్రతా చర్యలు, వివిధ పథకాలతో సహా మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలపై కూడా బీజేపీ దృష్టి సారించింది. అయితే, మోదీ సొంత నియోజకవర్గం వారణాసి, లేదా అయోధ్య నుండి కాకుండా బులంద్‌షహర్ నుండి ప్రచారాన్ని ప్రారంభించాలనే నిర్ణయం వెనుక వ్యూహాత్మక హేతువుపై ఊహాగానాలకు దారితీసింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లో తిరుగులేని విజయం సాధించిన బీజేపీ, 2019లో 80కి 62 సీట్లను మాత్రమే గెలుచుకుంది. పశ్చిమ ఉత్తరప్రదేశ్ ఆరు నియోజకవర్గాల్లో ఓటమిని ఎదుర్కొన్న బీజేపి ఆప్రాంతం సవాలుగా మారింది. రాబోయే 2024 ఎన్నికలతో ప్రధాని మోదీ ఈ ట్రెండ్‌ను తిప్పికొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న 14 సీట్లలో ఎనిమిది స్థానాల్లో 8 బీజేపీ ఎంపీలు కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే బులంద్‌షహర్ నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించడం అదృష్టమని బీజేపీ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికల్లో పార్టీ సవాళ్లను ఎదుర్కొన్న ప్రాంతాల్లోని ఓటర్లతో కనెక్ట్ అవ్వాలని ప్రధాని మోదీ భావిస్తున్నారు. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని పోటీ స్థానాల్లో విజయం సాధించే ప్రయత్నంలో గెలుపు మంత్రాన్ని పంచుకోవడంపై దృష్టి సారించింది బీజేపీ.

## రీసర్వే చేసి అభ్యర్థులను

## మరోసారి మార్చే ఛాన్స్



టార్గెట్ 175పై గురిపెట్టిన వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. గెలుపు గుర్రాల వేట కొనసాగిస్తున్నారు. ఈ మేరకు సర్వేలు చేయించి..వాటి ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేస్తున్నారు. నియోజకవర్గాల వారీగా పలు సామాజిక సమీకరణలను లెక్కల్లోకి తీసుకుని..ఇన్‌ఛార్జ్‌లను నియమిస్తున్నారు. పలు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల్లో సిట్టింగ్‌లను మార్చి కొత్తవారికి అవకాశం కల్పించారు. కొంతమంది ఎమ్మెల్యేలను ఎంపీలుగా.. ఇంకొంతమంది ఎంపీలను ఎమ్మెల్యేలుగా బరిలోకి దించుతున్నారు. ఇప్పటివరకూ మొత్తం నాలుగు జాబితాలోను రిలీజ్ చేసిన వైసీపీ..58 అసెంబ్లీ స్థానాలు, 10 పార్లమెంట్ నియోజక వర్గాల్లో కొత్తవారిని నిమమించింది.పలు నియోజకవర్గాల్లో పార్టీ చేసిన మార్పులపై స్థానిక నేతల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయిలో కొత్త ఇన్‌ఛార్జ్‌లకు క్యాడర్ సహకరించని పరిస్థితి ఉంది. దీంతో ఈ మార్పులు, చేర్పులు చేసిన నియోజకవర్గాల విషయంలో పార్టీ హైకమాండ్ పునరాలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో రీ సర్వేలు చేయిస్తున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా ఎమ్మిగనూరు ఇన్‌ఛార్జ్‌గా మాజీ ఎంపీ బుట్టా రేణుక అవకాశం దక్కనున్నట్టు తెలుస్తోంది. మొన్నటి మార్పుల్లో ఇన్‌ఛార్జ్ హోదా దక్కించుకున్న వెంకటేష్‌కు..రాష్ట్రస్థాయిలో కార్పొరేషన్ చైర్మన్ హోదా ఇచ్చే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి కుటుంబానికి కూడా న్యాయం చేస్తామని జగన్ హామీ ఇచ్చారని సమాచారం.ఎమ్మిగనూరుతో పాటు ఇతర నియోజకవర్గాల్లో కూడా రీసర్వే చేసి అభ్యర్థులను మరోసారి మార్చే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల్లో మరోసారి సర్వే చేయించాలని పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.ఆయా జిల్లాల్లో టిక్కెట్ దక్కని, నియోజకవర్గాలు మారిన కొందరు నేతలు ఇతర పార్టీలవైపు చూస్తున్నారు. దీంతో పార్టీ విజయావకాశాలు దెబ్బతినే అవకాశం ఉండడంతో సీఎం జగన్ అప్రమత్తమైనట్టు తెలుస్తోంది. దీంతో ప్రస్తుతం చేపట్టిన మార్పులు, చేర్పుల వల్ల ఏఏ నియోజకవర్గాల్లో నష్టం వాటిల్లుతుందనే అంశాలపై మరోసారి సర్వే చేయించి నిర్ణయాలు తీసుకోవాలని అధిష్టానం భావిస్తున్నట్లు రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఈ పరిణామాలు తమ టికెట్‌కు ఎక్కడ ఎసరు పెడతాయోనని టెన్షన్ పడుతున్నారు..కొత్తగా ఇన్‌ఛార్జ్ బాధ్యతలు స్వీకరించిన నేతలు.

## 'అర్జున' గ్రహీతలకు

## సీఎం రేవంత్ రెడ్డి సన్మానం



మన రాష్ట్రానికి చెందిన అర్జున అవార్డు గ్రహీతలు, ఆసియా క్రీడల్లో పతకాలు సాధించిన విజేతలు బుధవారం (జనవరి 23) సచివాలయంలో సీఎం ఏ.రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ముఖ్యమంత్రి ప్రతి క్రీడాకారుడిని పలకరించి వారి విజయాలు, భవిష్యత్తు టోర్నీలను అడిగి తెలుసుకున్నారు. విజేతలందరినీ సీఎం శాలువాలతో సత్కరించి, వారి విజయాలకు గుర్తుగా పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి క్రీడాకారుడు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, జాబితాను రూపొందించాలని ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణలో క్రీడల అభివృద్ధికి తమ ప్రభుత్వం తగినంత ప్రోత్సహం అందిస్తుందని సీఎం తెలిపారు. అర్హతలకు అనుగుణంగా ఆర్థిక సాయం, ఉద్యోగావకాశాలు కల్పించి క్రీడాకారులను ప్రోత్సహించాల్సిన ఆవశ్యకత ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా విజేతలందరూ తమ పతకాలను, అవార్డులను సగర్వంగా ముఖ్యమంత్రికి చూపించారు. ముఖ్యమంత్రి గారు అందించిన ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలిపారు. హుసాముద్దీన్ (బాక్సింగ్ , కామనెవ్లెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేత), ఈషా సింగ్ (షూటింగ్ , ఆసియా క్రీడలు 2023 బంగారు పతక విజేత), ఆసియా క్రీడలు 2023లో పాల్గొన్న నిఖత్ జరీన్ (బాక్సింగ్‌లో కాంస్య పతకం), కినాన్ చెనై డారియస్ (షూటింగ్‌లో బంగారు పతక విజేత), అగసర నందిని (అథ్లెటిక్స్‌లో కాంస్య పతక విజేత), ఎన్. సిక్కి రెడ్డి (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్) పి. గాయత్రి గోపీచంద్ (బ్యాడ్మింటన్ పార్టిసిపెంట్). పారా అథ్లెట్, పారా గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ అయిన జీవన్‌జీ దీప్తి ముఖ్యమంత్రిని కలిశారు.

# ఇండియా, ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్ ను తిలకించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 25 ( వాస్తవ తెలంగాణ): ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఉప్పల్ లో జరుగుతున్న ఇండియా , ఇంగ్లాండ్ టెస్ట్ మ్యాచ్ ను గురువారం ఛైర్మెన్ జగన్ మోహన్ రావు,ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తిలకించారు. ఈ కార్యక్రమంలోమల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్,బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకుల మహేందర్, జట్టా కిషోర్, మందా చంద్రశేఖర్, నిరంజన్ చారి, కొక్కొండ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేసిన చిలుగూరి శ్రీకాంత్



-ఘనంగా చిలుగూరి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు



ఉప్పల్, జనవరి 25 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ హరిజన బస్తి, అంగన్ వాడి కేంద్రంలో గురువారం ఉప్పల్ డివిజన్ బిఆర్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు చిలుగూరి శ్రీకాంత్ పుట్టిన రోజు సంధర్భంగా అంగన్ వాడే సెంటర్ లో గర్భిణి స్త్రీలకు పండ్లు, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. అలాగే 3, 6 సంవత్సరాల పిల్లలకు పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ పి. శోభారాణి ఆయా ఎస్. వెంకటమ్మ , గవర్నమెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో చిలుగూరి శ్రీకాంత్ పంచి పెట్టడం జరిగింది. శ్రీకాంత్ తన పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో సేవా కార్యక్రమాలు చేయడం పట్ల టీచర్లు ఆయాలు సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంగన్ వాడి కేంద్రంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని శ్రీకాంత్ వెల్లడించారు.

# ఎస్ ఎల్ బి ఫుడ్ కోర్టుని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**చిలుకానగర్, జనవరి 25 ( వాస్తవ తెలంగాణ ):** చిలుకా నగర్ డివిజన్లోని అంబేద్కర్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద ఎస్ ఎల్ బి ఫుడ్ కోర్ట్ ని ప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి , చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి కోర్టు యజమాని సుదర్శన్ , శివ కు శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఏర్పాటు చేసిన ఎస్ఎల్బి ఫుడ్ కోర్టు లో నాణ్యమైన, సరసమైన ధరలకు టిఫిన్స్ , స్నాక్స్ కస్టమరులకు అందే విధంగా చూడాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకై ఆధారపడకుండా స్వయం ఉపాధికి ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఎటువంటి సహాయ సహకారాలు ఉన్న తనని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంధం నాగేష్, కొక్కొండ జగన్ ,ఏడుల కొండలు రెడ్డి, పిట్టల నరేష్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్,చర్యల శ్రీనివాస్, రాజ్ కుమార్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, గౌస్, షఫీ, రవి వర్మ, ఫారూఖ్, యాదగిరి, బాలు, శ్యామ్, ఇలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిపాడులో జాతీయ ఓటర్ల దినోత్సవం అవగాహన కార్యక్రమం.

**సీనియర్ సిటీజేన్స్ ను కు సన్మానం నిర్వహించిన.. మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్**



మర్రిపాడు. (ప్రభాకర్ మేకల//వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్): ప్రజాస్వామ్యంలో పౌరుడికి ఉండే హక్కులలో ఓటు హక్కు ఎంతో ప్రధానమైనదని. ఓటు హక్కు పౌరుడి చేతిలో వజ్రాయుధం అని. ఇది కేవ లం హక్కు మాత్రమే కాదు, విజ్ఞతతో, విచక్షణతో నిర్వహించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైఉన్నదని స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఆనందరావు తెలియజేసారు. గురువారం జనవరి25జాతీయ ఓటర్ల దినోత్సవం కావడంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తో కలిసి మరిపాడు కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ర్యాలీ నిర్వహించి ఓటు పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ ను కు సన్మానం నిర్వహించి పెద్దలపై తమ ఔన్నత్యాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా తహసీల్దార్ ఆనందరావు మాట్లాడుతూ విద్యావంతులు నేడు కూడా ఓటు ప్రాముఖ్యతను గుర్తించడం లేదని. నేను ఒక్కడినే ఓటు వేయక పోతే ఏమవుతుందనే నిర్లక్ష్య ధోరణి కొందరిది యితే, అన్ని పార్టీలలో లొసుగులు ఉన్నపుడు ఎవరికి ఓటు వేయగలం, అందరూ అందరే అన్న నిర్లిప్తత మరికొందరిది. ఈ నిర్లిప్త ధోర ణిని విడనాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తెలియజేసారు. కొందరి ఓట్లు గల్లంతవడం, దొంగ ఓట్లు పడటం లాంటి అక్రమాలను నివారించాలంటే ఓటర్లంతా తమ ఓటు హక్కును సద్వినియోగంచేసుకోవాలి. తమకు ఏ అభ్యర్థి నచ్చని పక్షంలో విషయం తెలియచేయడానికి ప్రస్తుతం 'నోటా' అనే ప్రత్యామ్నాయం కూడా ఉన్నది.ఓటు అనే రెండక్షరాలకు ప్రపంచ గతిని మార్చే శక్తి ఉన్నది. ఓటు వ్యక్తి అస్తిత్వాన్ని గుర్తిస్తుంది. వ్యవస్థ మార్పుకు నాంది పలుకుతుంది. అందుచేత ఓటు హక్కున్న ప్రతి వయోజనుడుతమ ఓటును వేసి, తమకు నచ్చిన అభ్యర్థినిఎన్నుకొని, సుపరిపాలన సాధించేందుకు తమ సామాజిక బాధ్యతను గుర్తించాలని ఈ సందర్భంగా మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సురేంద్ర రెవెన్యూ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరిపై మళ్లీ కాంగ్రెస్ జెండానే ఎగరేద్దాం.





**ముఖ్యమంత్రి రేవంత్ కు మరోసారి బహుమానంగా ఇద్దాం - ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్, జనవరి 25 ( వాస్తవ తెలంగాణ):మల్కాజిగిరిలో మరోసారి చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ పార్టీ సన్నద్ధమవుతోంది. లోక్ సభ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ జెండా పాతుదామని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ని పార్లమెంటుకు పంపి, ముఖ్యమంత్రి చేసిన ఘనత మల్కాజిగిరిదేనన్న ఆయన.... మరోసారి గెలిచి బహుమానంగా ఇద్దామని చెప్పారు. పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో ఏ.ఎస్ రావ్ నగర్, చెర్లపల్లి డివిజన్ నాయకులతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. రాబోయే లోక్ సభ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పరమేశ్వర్ రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గానికి 10 కోట్ల నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేసిన పరమేశ్వర్ రెడ్డి.. నియోజకవర్గంలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారం కోసం ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్,సీనియర్ నాయకులు, ఏ.ఎస్ రావ్ నగర్ కి చెందిన రాఘవ రెడ్డి, అంజి రెడ్డి, వీవీ రాజు, అల్లూరయ్య, గడ్డం ప్రసాద్, పెద్ది శ్రీను, పెద్ది నాగరాజు, అజిద్, లింగం మరియు విట్టల్ మరియు చెర్లపల్లి డివిజన్ కు చెందిన గడ్డం యాదగిరి, సీతారాం రెడ్డి, పోచయ్య, వెంకట్ రెడ్డి, శ్రవణ్ గౌడ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో పెండింగ్ పనులు పూర్తి చేయాలి





**-నగర కమిషనర్ రోనాల్డ్ రోస్ కు వినతిపత్రం అందజేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్**

హబ్సిగూడ, జనవరి 25 ( వాస్తవ తెలంగాణ ): డివిజన్ లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కినేని చేతన హరీష్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిహెచ్ఎంసి ఆఫీసులో కలిసి పెండింగ్ లో ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టు పనులను, కొత్తగా శంకుస్థాపనలు జరిగిన పనులు మూడు నెలలైనా ప్రారంభించకపోవడం కాంట్రాక్టర్లు ను అడిగిన పెండింగ్ బిల్లులు రావడం లేదని పనులు చేయకపోవడం , టౌన్ ప్లానింగ్ సంబంధించిన సమస్యలు ప్రభుత్వ స్థలాలను అధికారులు సరింగా పట్టించుకోకపోవడం, యు జి డి కొత్త ప్రాజెక్టు పనులు, పెద్ద చెరువు డ్రైనేజ్ వాటర్ చుట్టుపక్కన కాలనీ నుంచి రాకుండా చేయాలని కమిషనర్ కు కార్పొరేటర్ చేతన హరీష్ వినతి పత్రం అందజేశారు. కమీషనర్ సానుకూలంగా స్పందించి త్వరలో పండ్లు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ తెలిపారు.

# ఘనంగా తవిడ బోయిన గిరిబాబు జన్మదిన వేడుకలు





రామంతపూర్, జనవరి 25 (వాస్తవ తెలంగాణ):కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు జన్మదిన వేడుకలు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆఫీస్ లో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర రెడ్డి, కొల్లాపూర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే శిరీష అలియాస్ బర్రెలక్క, పబ్బోజు బిక్షపతి చారి, గాయం శ్రీధర్ రెడ్డి ,బెజ్జం యాదగిరి, పూస బాలకిషన్ ,నాగరాజు నేత ,ఎస్ కే జాంగిర్ ,.నహిముద్దీన్, మహబూబ్ అలీ, డివిజన్ మహిళా అధ్యక్షురాలు ఆకుల సంధ్య , జన్మదిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని గిరిబాబు అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎస్ ఎల్ బి ఫుడ్ కోర్టుని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





చిలుకానగర్, జనవరి 25 ( వాస్తవ తెలంగాణ ): చిలుకా నగర్ డివిజన్లోని అంబేద్కర్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద ఎస్ ఎల్ బి ఫుడ్ కోర్ట్ ని ప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి , చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి కోర్టు యజమాని సుదర్శన్ , శివ కు శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఏర్పాటు చేసిన ఎస్ఎల్బి ఫుడ్ కోర్టు లో నాణ్యమైన, సరసమైన ధరలకు టిఫిన్స్ , స్నాక్స్ కస్టమరులకు అందే విధంగా చూడాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకై ఆధారపడకుండా స్వయం ఉపాధికి ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఎటువంటి సహాయ సహకారాలు ఉన్న తనని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంధం నాగేష్, కొక్కొండ జగన్ ,ఏడుల కొండలు రెడ్డి, పిట్టల నరేష్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్,చర్యల శ్రీనివాస్, రాజ్ కుమార్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, గౌస్, షఫీ, రవి వర్మ, ఫారూఖ్, యాదగిరి, బాలు, శ్యామ్, ఇలేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా మిగిలిన ఉన్న పనులు పూర్తి చేయాలి

**సర్పంచ్ మహిపాల్ రెడ్డి**

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరమ్ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చిట్కుల మహిపాల్ రెడ్డి అధ్వర్యంలో జనరల్ బాడీ మీటింగ్ మరియు గ్రామసభ నిర్వహించరు జనరల్ బాడీ మీటింగ్ లో గ్రామ వార్డు లలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు , చేయాల్సిన పనులు గురంచి 26 రిపబ్లిక్ డే ఘనంగా నిర్వహించకని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐలయ్య యాదవ్ వార్డు సభ్యులు రామ్ రెడ్డి సంతోష్ కుమార్ తోఫిక్ యాదగిరి హుమేరాలైక్ నవీతదశరథ బాలేష్ జయమ్మబిక్షపతి ప్యాక్స్ డైరెక్టర్ జావేద్ పాషా వెంకట్ ఆత్మ కమిటీ డైరెక్టర్ రేణుకమహేందర్ హై స్కూల్ ప్రిన్సిపల్ వెంకట్ స్వామి గౌడ్ బీఆర్ఎస్ నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రూప గౌడ్



పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేర్యాల రవీందర్రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన సిబ్బంది

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,గోదావరిఖని స్థానిక కిమ్స్ డిగ్రీ పీజీ కళాశాలలో, కిమ్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పేర్యాల రవీందర్రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సహజ,రూసో, కిమ్స్ డిగ్రీ మరియు పీజీ,హెూటల్ మేనేజ్మెంట్, అధ్యాపకులు అందరూ కలిసి రవీందర్రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ జన్మ దిన వేడుకల కార్యక్రమంలో దాదాపు యాభై మందికి పైగా విద్యార్థులు అధ్యాపకులు రక్తదానం చేశారు. అంతే కాకుండా కళాశాల ఆవరణలో చెట్లు నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు. కిమ్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ సాకేత్ రామారావు మరియు వివిధ కిమ్స్ కళాశాలలకు చెందినటువంటి ప్రిన్సిపల్స్ అశోక్ రావు, కృష్ణ మోహన్ రావు, అనూష్ రెడ్డి,అధ్యాపకులు సిబ్బంది అధిక




సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు

# తెలంగాణ కాంగ్రెస్ బూత్ లీడర్స్ కన్వెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఈరోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న బూత్ లెవెల్ కన్వీనర్ల శిక్షణా శిబిరానికి రామగుండం నియోజకవర్గం నుండి రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్



సారధ్యంలో ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లీడర్స్ వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, గోదావరిఖని గురువారం రోజున ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల నుండి స్థానిక ఇందిరమ్మ విగ్రహం వరకు విద్యార్థులు ఓటరు చైతన్య ర్యాలీ ని నినాదాలు ఇస్తూ నిర్వహించడం జరిగింది. తదనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి గారా మాధవి ఈ సందర్భన్నీ ఉద్దేశించి మాట్లాడుతూ పదునెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలియజేసారు. ఒక మంచి సమాజం నిర్మితము కావాలంటే ఒక మంచి నాయకుడు కావాలి,మంచి నాయకున్నీ ఎన్నుకోవాలి అంటే ఓటరు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండ తన ఓటు హక్కును వినియోగించే కోవాలని




తెలియజేసారు. అనంతరము అందరి చేత ఓటరు ప్రతిజ్ఞ చేయంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జీడీ కనకయ్య,అధ్యాపకులు శ్రీధర్, రెహేమాన్, శంకరయ్య, శ్రీనివాస్, రాజిరెడ్డి, కమాలకర్ రావు,సతీశ్, రామ్మూర్తి, శ్రీగోదా, ప్రియదర్శిని, బాగ్య లక్ష్మీ, శైలజ, కళరాధ, శారదా, స్వప్న, జగదేశరీ తదితరులు పాల్గొన్నారు.

# 27.28 వ తేదీ రెండు రోజులు హజ్రత్ తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్: తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు ప్రారంభం. గోదావరిఖని పట్టణంలోని కాకతీయ నగర్ లో గల శ్రీహజరత్ తాజుద్దీన్ బాబా దర్బార్(మందిరం)లో బాబా జన్మదిన వేడుకలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని కాకతీయ కాలనీ దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ బాబా జన్మదిన వేడుకలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నామన్నారు. 27న గోదావరిఖని మెయిన్ చౌరస్తా వద్ద చందల్ తీసి దర్బార్ వరకు ఊరేగింపు వేడుకలను నిర్వహించనున్నామని, అలాగే 28న దర్బార్ లో కూల్(పుణ్యవచనం) కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని, బాబా భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్ రావు, నరేష్ రావు, సురేష్ రావు ప్రకటనలో తెలిపారు.



# రామగుండం ప్రాంతంలో లో లారీ యజమానుల సంక్షేమ సంఘం నిరవధిక సమ్మె

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,రామగుండం ప్రాంతంలో లో లారీ యజమానుల సంక్షేమ సంఘం నిరవధిక సమ్మె చేపట్టినారు.వారి యొక్క డిమాండ్లు తెలియజేస్తూ రామగుండం కుందన్ పల్లి నుండి పాలకుల్లారా ప్రజలారా దయచేసి మాకు మద్దతు ఇవ్వండి అంటూ వారి సమ్మె చేపట్టినారు.రామగుండం ప్రాంతంలో బూడిదను నమ్ముకొని దాదాపుగా రెండు వేల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలియజేశారు.ఎన్ టీ పి సి యజమాన్యం ప్రవేటు బూడిద టెండర్లు నిలిపివేయాలని అలాగే,బూడిద లిఫ్టింగ్ మరియు రవాణా స్థానికులకే ఇవ్వాలి తెలియజేస్తూ వారి యొక్క నిరవధిక సమ్మె చేపట్టినారు.ఈ సమ్మె లో లారీ యజమానుల సంఘం ముఖ్య సలహాదారుడు టీ.పాండురంగారావు, అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి, సంపంగి శ్రీనివాస్, మరియు అంతర్గం ఎంపీపీ దుర్గం విజయ, ఉరిమెట్ల రాజలింగం, పెండ్యాల మహేష్, రాజ్ కుమార్, ఆడేపు రాజేశం, గంగాధరి రమేష్,




ఫాదరి సత్తన్న, అనిల్ రావు, సంపత్ రావు, కే శ్రీనివాస్ మరియు తదితరులు ఈ సమ్మె లో పాల్గొన్నారు.

# సంగారెడ్డి పట్టణంలో ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరి పాటించాలి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :35వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సంగారెడ్డి ట్రాఫిక్ ఎస్ఐ రాములు, ఎల్ అండ్ టి సిబ్బంది సంగారెడ్డి ఎక్స్ రోడ్డు వద్ద వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనాలను నడుపుతున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. బైకు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ ధరించకుండా టూ వీలర్స్ వెహికల్స్ నడిపినట్లయితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రతి వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి ఉండాలని తెలిపారు.



# సంగారెడ్డి జిల్లాలో ఓటరు దినోత్సవ ర్యాలీ







సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సంగారెడ్డిలో గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ అతిథి గృహం వద్ద కలెక్టర్ వల్లూరి క్రాంతి జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగింది. ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్గా నమోదు చేసుకోవాలని కోరినారు. ఓటు అనేది భారతదేశంలో ఒక మనిషికి ఒకటి మాత్రమే ఓటు ఉంటుందని పేర్కొన్నారు ఓటరు జాబితాతో పాటు వివిధ శాఖల వారు ముగ్గులు వేసి. కార్యాలయం ముందు సంబరపరచారు ఎంపికైన వారికి బహుమతులు కూడా అందజేశారు. కార్యాలయ మీటింగ్ హాల్లో ఓటరు రామాయణం చరిత్ర నిర్వహించారు అందులో వేషాధారణ పాత్రలో కళాకారులు పాటలు పాడుతూ పద్యాలు పాడుతూ రామాయణ ఘట్టం యుద్ధం ఆంజనేయుని పాత్రలు రావణాసుర పాత్రలు ప్రజలను ఆకట్టుకున్నాయి.

# మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ కూ మల్లిఖార్జున స్వామి కళ్యాణానికి ఆహ్వానం.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ యాదవ సంఘం అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ (జంగయ్య యాదవ్ ) నూ మర్యాదా పూర్వకంగా కలవడం జరిగింది ఈ నెల 28-01-2024 ఆదివారం రోజున శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణనికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మామిండ్ల శ్రీనివాస్ యాదవ్, రుద్రఘణం మహేష్ యాదవ్, జలబోయిన కిట్టూ యాదవ్, చరణ్ యాదవ్.పాల్గొన్నారు.



# 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం నందు 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లను త్వరితగతిన చేయాలని. ఈ సంధ-ర్భన్ని పురస్కరించుకొని ఈరోజు ఆర్.జి.1 ఏరియా జియం శ్రీ చింతల శ్రీనివాసు జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఆర్జీ-1 ఏరియాలో నిర్వహించనున్న 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, అన్ని గనుల మరియు డిపార్ట్ మెంట్ల ఉన్నతాధికారులు వారికి నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నట్లు, మార్చ్ పాస్ట్, ఉత్తమ ఉద్యోగులకు సన్మానము పలు సాంస్కృతిక కార్యాక్రమాలు ఉదయం 9.00 గంటల నుండి కార్యాక్రమం ప్రారంభంకానున్నదని, కావున ఉద్యోగులు, సూపర్ వైజర్లు, యూనియన్ ప్రతినిథులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు మరియు పట్టణ ప్రాంత పురజనులందరూ హాజరు అయి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు.జీఎం ఎం. రామ్ మోహన్, ఏజీ.ఎం పర్సనల్




లక్ష్మి నారాయణ, డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరా రెడ్డి, సీనియర్ పిఒ బంగారు సారంగ పాణి, డివైఎస్.ఈ వసంత్ కుమారు తదితరులు పాల్గొన్నారు.

# ఏడో వ డివిజన్ పవర్ హౌస్ కాలనీలో భూకబ్జాదారుడు కఠిన చర్యలు తీసుకోవాలని బస్తీ వాసుల నిరసన

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:ఏడో వ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పవర్ హౌస్ కాలనీలోని 10 రోజుల నుండి సులబ్ కాంప్లెక్స్ ను అక్రమంగా కూల్చివేయటాన్ని నిరసిస్తూ బస్తివాసులు మరియు మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు స్థలం వద్దకి రామగుండం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్ వచ్చి బస్తీ వాసులతో భూ కబ్జారనిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు బస్తీ వాసులకు హామీ ఇచ్చారు మాకు అవసర నిమిత్తము నిర్మించిన మరుగుదొడ్లను అక్రమంగా కూల్చివేసిన భూకబ్జాదారుడు అయినటువంటి పెంచాల తిరుపతిపై కఠినమైన చర్యలు తీసుకొని మా బస్తీ వాసులకు నిర్మించిన సులువు కాంప్లెక్స్ స్థలమును మాకు అప్పగించాలని కోరడం జరిగినది ప్రజల బస్తీ వాసుల ఆగ్రహానికి



గురికావాల్సి వస్తది అని హెచ్చరిక చేసినారు లేనిచో ఇది ఎంతటి పోరాటానికైనా సిద్ధమని తెలియజేసినారు ఇంకా ఈ కార్యక్రమంలో భక్తి వాసులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పూలు ఇచ్చిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా, రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఈ రోజు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ వద్ద హెల్మెట్ ధరించి మరియు ట్రాఫిక్ రూల్స్ సక్రమంగా పాటిస్తూ ఉన్నటువంటి వాహనదారులకు ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్,ఎస్సై ఉదయ్ కిరణ్ లు గులాబీ పువ్వులు ఇచ్చి అభినందించారు. హెల్మెట్ లేకుండా మరియు ట్రాఫిక్ నియమాలను పాటించని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.



# సంగారెడ్డి: గొల్ల కురుమలకే టికెట్ ఇవ్వాలి నగేష్.



వాస్తవ తెలంగాణ సంగారెడ్డి న్యూస్ :సంగారెడ్డి జిల్లా కేంద్రంలో గొల్ల కురుమ సంఘం అధ్యక్షులు నగేష్ మీడియా సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలకు కురుమలకు సీట్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఒక సీటును ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో 50 లక్షల జనాభా కలిగిన గొల్ల కురుమలకు ప్రాతినిధ్యం జనాభా ప్రకారం ఇవ్వాలని అన్నారు అన్ని పార్టీలు గొల్ల కురుమలను అణగదొక్కుతున్నారని గొల్ల కురుమలకు అన్ని పార్టీలు మెదక్ లోకసభ స్థానాన్ని కురుమలకు మాత్రమే కేటాయించాలని డిమాండ్ చేశారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి కలెక్టర్




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ :మహిళలందరూ ఆర్థికంగా ఎదిగేందుకు శిక్షణ సంస్థలు కృషి చేస్తున్నాయని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ శిక్షణ కేంద్రంలో మహిళలకు 50 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని చెప్పారు కార్యక్రమంలో ఎస్బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్, రోహిత్ కుమార్, సంస్థ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# నాగారం లో అంతర్జాతీయ ఓటరు దినోత్సవం




కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో ఈ రోజూ అంతర్జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీలో అధ్వర్యంలో ప్రతి ఒక్కరూ నిజాయతీగా తమ తమ ఓటును సవ్యంగా, న్యాయంగా, ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకొని దేశ భవిష్యత్తు లో క్రియాశీలా పాత్ర పోషించాలని నాగారం కమిషనర్ రాజేంద్ర కుమార్, చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ మల్లేశ్ యాదవ్,కూ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు కలిసి ప్రతిజ్ఞా చేశారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి : తహసిల్దార్ విజయలక్ష్మి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు కూడా మతం,జాతి, ప్రాంతం, కులం, వర్గం, బాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ఓటు హక్కు వినియోగించుకోగలరని కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆర్ఐ నాగరాజ్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి ఎన్నికల ప్రచారానికి సిద్ధమైన వైసీపీ ప్రచార రథం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :20 24 సార్వత్రిక ఎన్నికల కోసం ముందస్తుగానే ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రచార రథం సిద్దమైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి ఇప్పటికే వైఎస్ఆర్సిపి కేంద్ర కార్యాలయం ఉ దయగిరి అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేరు క రారు చేయడంతో ఎన్నికల ప్రచారానికి ముందస్తుగానే ప్రచారం చేసే పనిలో వైయస్ఆర్సీపీ శ్రేణులు నిమగ్నమై ఉన్నారు

# దాతలు ముందుకు రావడం అభినందనీయం



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో టి యల్ రెడ్డి క్లాప్ ఫౌండేషన్ వారి సహకారంతో స్పందన ఫౌండేషన్ ఆర్గనైజర్ నారాయణ సార్ విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజ్ మాట్లాడుతూ దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు విధిగా పుస్తక పఠనం చేయడం అలవాటుగా మార్చుకోవాలి దీనివలన పిల్లల్లో జ్ఞాపకశక్తితో పాటు ఆలోచన శక్తి మరియు నైతిక విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, నాగేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతకు చర్యలు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణం ను పరిశుభ్రం చేయించేలా వైద్యాధికారిని శివ కల్పన చర్యలు తీసుకున్నారు వైద్యశాల ఆవరణంలో కంప చెట్లు పిచ్చి మొక్కలు మొలచి ఉండడంతో ఇబ్బందికరంగా ఉండేది జెసిబి తో వీటిని ఏర్పాటు చేయించి తొలగించేలా చేశారు

# భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగేలా కృషి : శ్రీలత రాజిరెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : తూప్రాన్ మండలంలోని గుండేడి పల్లి గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని శ్రీలత రాజిరెడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన జనరల్ బాడీ మీటింగ్ లో తెలిపారు , సభలు గ్రామంలో అసంపూర్తిగా మిగిలిన పనుల గురించి తెలుసుకొని వాటిని త్వరగా పూర్తి చేయాలని గ్రామంలోని ప్రతి వార్డు అభివృద్ధిలో ముందుండాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీలత రాజి రెడ్డి , పాలకవర్గం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# గొట్టిపాటి కొండపనాయుడు ఆదర్శ రాజకీయవేత్త.



సీనియర్ నాయకుడు పంగా వెంగళరెడ్డి.

కావలి(వాస్తవ తెలంగాణ ప్రతినిధి) :స్వర్గీయ గొట్టిపాటి కొండపనాయుడు ఆదర్శ రాజకీయవేత్త అని సీనియర్ రాజకీయనాయకుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ప్రధాన అనుచరుడు పంగా వెంగళరెడ్డి అన్నారు .కొండపనాయుడు వర్ధంతి సందర్భంగా గురువారం తమ నాయకుడు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆదేశానుసారం కావలి ఏరియా హాస్పిటల్ వద్ద ఉన్న గొట్టిపాటి కాంస్య విగ్రహానికి పంగా వెంగలరెడ్డి తో పాటు కాటం రెడ్డి ఇతర అనుచరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వెంగలరెడ్డి మాట్లాడుతూ కొండపనాయుడు జీవితం ఆదర్శ ప్రాయమని ఆయన వలె తమ అభిమాన నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి కూడా నీతి నిజాయితీలతో పేద ప్రజలకు అండగా పనిచేస్తున్నారని పదవి ఉన్నా లేకున్నా తనను నమ్ముకున్న వారి కోసం కొండపనాయుడు ఎలా అండగా నిలిచేవారో తమ నేత కాటం రెడ్డి కూడా అంతేనని వెంగలరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సాయి కోపరేటివ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్ రెడ్డి , పద్మనాభ రెడ్డి గారు, సతీష్ రెడ్డి, పంగా వెంగళరెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, గొట్టిపాటి ఉమామహేశ్వ-రరావు, చిలకపాటి చంద్రశేఖర్ ,మద్దులూరి కొండల్,కె. గోపికృష్ణ, శ్రీనివాస్ నాయుడు, అప్పల కళ్యాణ్ చక్రవర్తి, దద్దాల వెంకటస్వామి, గుంజి సురేష్, కున్నం తిరుమల్ రెడ్డి, టిడి రాజు, గుర్రం మల్లికార్జున చౌదరి, కుంతూరు శ్రీనివాసులు, పాల్గొన్నారు

# నాయి బ్రాహ్మణుల సంక్షేమమే టిడిపి ధ్యేయం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి: నాయి బ్రాహ్మణ సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయ-ʼమని ఉదయగిరి నియోజకవర్గ సాధికార సమితి జిల్లా కమిటీ మెంబర్ మైదుకూరు వెంకటసుబ్బయ్య తాళ్లూరు రమణయ్య తెలిపారు పట్టణంలోని పలు సెలూన్ షాపుల్లో కరపత్రాలు అందజేశారు 20 24 ఎన్నికల్లో నాయి బ్రాహ్మణులు ఏకమై తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రభుత్వం ఏర్పాట్లు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు

# గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరిలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఉదయగిరి మండలంలోని ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు చేపడుతున్నారు కార్యాలయాల్లో ఆవరణంలో మూడు రంగుల కాగితాల తోరణాలను సిద్ధం చేస్తున్నారు జాతీయ జెండా ఎగరవేసి జండా దిమ్మెలను శుభ్రం చేసే పనులు చేపట్టారు కార్యాలయంలో సిబ్బందికి రంగు కాగితాలను అతికించే పనిలో నిమగ్నమై కనిపించారు

# ఉదయగిరిలో రిజిస్ట్రేషన్ పై అవగాహన కార్యక్రమం



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :జగనన్న పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఉదయగిరి సబ్ రిజిస్టర్ కార్యాలయంలో గురువారం సచివాలయ సిబ్బందికి వీఆర్వోలకు అవగాహన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ అధికారిని విజయ రాణి మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఇళ్లకు సంబంధించి కార్డు ప్రేమ్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ విధి విధానాలు సూచనలు సలహాలు అప్లోడింగ్ విధానంపై అవగాహన కల్పించామన్నారు

# ఓటర్లను సన్మానించిన చేజర్ల తహాశీల్దారు పి.కృష్ణ

చేజర్ల జనవరి 25 (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) మండలంలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం చేజర్ల హైస్కూల్ విద్యార్థులతో ఉపాధ్యాయులతో చేజర్ల తహాశీల్దారు పి.కృష్ణ ఓటు హక్కు గురించి ప్రజలకు వివరిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో విద్యార్థుల చేత ముగ్గులు పోటీలు పెట్టి విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగినది.1974 వ సంవత్సరం నుండి ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లను తహాశీల్దారు సన్మానించడం జరిగింది.అదేవిధంగా విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు ఓటుహక్కు గురించి వివరించడం జరిగింది. ఇదే విధంగా మండలంలో అన్ని పోలింగ్ కేంద్రాలలో 14వ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిటి విజయ్ ఉన్నారు.



# ఉదయగిరిలో 14వ ఓటర్ల దినోత్సవం అవగాహన ర్యాలీ



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరి లోనే ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తాసిల్దార్ సా నా శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులచే అవగాహన ప్రతిజ్ఞ చేయించారు జనవరి 25 ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు ముఖ్యంగా 18 సంవత్సరాల యువతీ యువకులు అవగాహన చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిఎల్వోలు విద్యార్థిని విద్యార్థులు అధికారులు పాల్గొన్నారు

# నెల్లూరు సీసీసీ సెంటర్ ప్రారంభం

**కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి కాకాని, ఎంపీలు ఆదాల వేమిరెడ్డి, జడ్పీ ఛైర్ పర్సన్ ఆనం, మేయర్ పొట్లూరు**





నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్) : నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణంలో అధునాతన హంగులతో, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూ.850 లక్షలతో నూతనంగా నిర్మించిన కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ)ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్ తదితరులతో కలిసి గురువారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన నెల్లూరు కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా అత్యుత్తమ సేవలను అందించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అదేవిధంగా నగర ప్రజలు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి అవసరమైన పౌర సేవలను చక్కగా వినియోగించుకోవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇటువంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చక్కటి కమాండ్ కంట్రోల్ సెంటర్ ను నిర్మాణంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. 36వ డివిజన్ అధ్యక్షులు పిండి సురేష్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, ఏఎంసీ చైర్మన్ పేర్నటి కోటేశ్వరరెడ్డి, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొయిల్లా గౌరీ, కో అప్షన్ సభ్యురాలు సయ్యద్ మొబీనా తదితరులతో కలిసి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో ప్రారంభించిన కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ కు స్థలం కేటాయించిన కోన రఘుపతి





బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :నాయి బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ కి స్థలం కేటాయించిన బాపట్ల శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి ధన్యవాదాలు బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ నాయి బ్రాహ్మణ కమిటీ పెద్దలు బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలో నాయి బ్రాహ్మణ కమిటీ హాల్ కి మూడు సెంట్లు స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ కి శంకుస్థాపన కార్యక్రమం చేపట్టిన నాయి బ్రాహ్మణ సోదరులకు అభినందనలు తెలుపుతూ అదే విధంగా స్థానిక శాసనసభ్యులు మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి చేతుల మీదగా నాయి బ్రాహ్మణ సోదరులు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పల మురళి మాట్లాడుతూ బీసీ సోదరులైన నాయి బ్రాహ్మలకు స్థలం కేటాయించడం చాలా హర్షించదగ్గ విషయం అన్నారు వెంటనే శంకుస్థాపన కార్యక్రమం కూడా చేపట్టడం చాలా ఆనందదాయకం అన్నారు ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు అదే విధంగా శంకుస్థాపన కార్యక్రమంలో ఒక బీసీ నాయకులుగా నన్ను భాగస్వామిని చేసి నన్ను ఘనంగా సన్మానించడం సంతోషదాయకం అన్నారు నాయి బ్రాహ్మణ పెద్దలకు కమిటీ నాయకులకు సోదరులకు ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన ఉప్పాల మురళి గౌడ్,

# బాపట్ల ఎమ్మెల్యే అభ్యర్థిగా డా. కటికల శివ భాగ్యారావు



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :ఆల్ తెలుగు ప్రజా పార్టీ 2024 లో ఆంధ్రప్రదేశ్ ఎన్నికలో పోటీ చేయనున్నది. అయితే ప్రస్తుతం 25 నియోజకవర్గాల్లో ఎన్నుకొని పోటీ పోటీ చేయనున్నాము ఎంపీ స్థానాలకు కూడా పోటీ చేస్తున్నాము. ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలు నుంచి మా పార్టీ గ్రౌండ్ వర్క్ చేస్తున్నాది మేము ప్రజలకు ముఖ్యంగా చెప్పేది ఏమిటంటే గత 75 ఏళ్లగా ఆంధ్రప్రదేశ్ పరిపాలిస్తున్న నాయకులు తలుచుకుంటే ఏమైనా చేయవచ్చు అయినప్పటికీ ఇప్పుడు దాకా చేసిన పాలకులు ఎవ్వరు కూడా రాష్ట్రాన్ని ప్రగతి బాటలో నడిపించలేకపోయారు దీనికి గల కారణం పాలకులు మాత్రమే సంపాదించుకుంటారు ఎంతమంది పాలకు మారిన ప్రజల భవిష్యత్ మాత్రం మార్చలేకపోయారు. ఎంతమంది ముఖ్యమంత్రులు పాలించిన రాష్ట్రంలో సంపదని పుట్టించలేకపోతున్నారు ప్రజలకు పని చూపించలేకపోతున్నారు కనుక రాష్ట్రం అభివృద్ధి పథంలో వెనక పడి ఉంది కనుక ఆ పార్టీ ప్రజలందరిని లక్షాధికారులు చేయడమే మా పార్టీ ప్రధాన ధ్యేయం ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ది 12 గ్యారంటీలు %దీజ% ముఖ్యమంత్రి- ప్రతి కుటుంబాన్నీ లక్షలాధికారులు చేయటం -అవినీతి రహిత పాలన.%దీజ% అభ్యర్థినే ముఖ్యమంత్రిగా చేయు లక్ష్యంగా ఆవిర్భవించిన "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" ఈ రోజున బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ "ఆల్ తెలుగు ప్రజాపార్టీ" అభ్యర్థిగా డా. కటికల శివ భాగ్యారావు,, ఐ ఆర్ ఎస్- విటిఎస్ బలపరుస్తూ బాపట్ల నియోజకవర్గ పార్టీ సభ్యులు, కార్యకర్తలు ఏకగ్రీవగా తీర్మానం చేయడమైనది. ఈ పార్టీ ప్రధాన ఉద్దేశ్యాలైన 10 ఆశయాలు, 9 ప్రగతి వరాలు, 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న 2024 ఎన్నికలలో ఘనవిజయం సాధిస్తారని ఆశిస్తున్నాము. పుట్టుకతోనే లక్షలాధికారి,భూమిలేవి ప్రతి కుటుంబానికి 3 ఎకరాల భూమి, ప్రతి పేదవానికి వ్యవసాయం, వ్యాపారం మరియు వారి అభివృద్ధి కొరకు 10 వేల నుంచి 10 లక్షలు వరకు పావలా వడ్డీకే ఋణం, ఉచిత వైద్యం, పూరి గుడిసెలు లేని రాష్ట్రం, అవినీతి నిర్మూలన. రిజర్వేషన్స్, ఉచిత విద్య, విరుద్యోగ నిర్మూలన 25/1 / 2024 గురువారం సాయంత్రము 4 గంటలకు ఏర్పాటు చేసిన సమావేశం లో మీడియా మిత్రులకు సమక్షంలో కాగిత వరప్రసాద్ తెలియజేసారు.. ఈ కార్యక్రమం లో స్టేట్ కన్వీనర్ ఏపీ స్టేట్ కన్వీనర్ నమ్మి అప్పారావు యాదవ్, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కటికల రవికుమార్, గుంటూరు జిల్లా ఇన్చార్జి రామిశెట్టి బాలు, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్చార్జ్ చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన పెద్ది కృష్ణమూర్తి గౌడ్



దేవరుప్పుల ( వాస్తవ తెలంగాణ) దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ చేతుల మీదుగా 2024 నూతన సంవత్సరం వాస్తవ తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు , సందర్భంగా మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రతిక్షణం ప్రజల పక్షాన నిలబడి కథనాలు వార్తలు రాయడం గొప్ప విషయ మాన్నారు, వాస్తవ తెలంగాణ దినపత్రిక ముందు ముందు ఇంకా మంచి స్థాయిలో ఉండాలని గ్రామంలో జరిగే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాల కైనా ముందు ఉంది నిత్యం ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజల పక్షాన పోరాడుతున్న వాస్తవ తెలంగాణ పత్రికకు యజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సజ్జన్ నాయక్ , కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, ఎల్లప్ప ,శేఖర్, శ్రీకాంత్, చింత నిఖిల్ , తదితరులు పాల్గొన్నారు

# పలు కార్యక్రమంలో పాల్గొన్న వేగేశన నరేంద్ర వర్మ





బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :బాపట్ల మండలం, ములపాలం గ్రామానికీ చెందిన బడుగు పునయ్య గారు ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయపడగా ఆయనను పరామర్శించి వారికి తొడుగు ఎల్లపుడూ తెలుగుదేశం పార్టీ అండగా వుంటుందన్న బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు అదేవిధంగా బాపట్ల మండలం, మూలపాలెం గ్రామానికీ చెందిన వెరిచర్ల జగన్మోహన్ తల్లి గరైన వెరిచర్ల సలోమి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులుబాపట్ల మండలం నర్సయపాలెం గ్రామానికీ చెందిన ముట్లూరి భాస్కరరావు అనారోగ్యంతో మృతి చెందగా ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు

# వాస్తవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన పల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల (వాస్తవ తెలంగాణ ) దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి బి ఆర్ఎస్ పార్టీ ఆఫీసులో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి 2024 నూతన సంవత్సరం వాస్తవ తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ. ప్రజల పక్షాన నికారంగా నిలబడి ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజలకు న్యాయం జరిగే వరకూ వాస్తవ తెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేస్తుందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో వాస్తవ తెలంగాణ దినపత్రిక ముందుంటుందన్నారు . కార్మికులు కర్షకులు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వాస్తవ తెలంగాణ పత్రిక నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగ అర్జున్, పాల్గొన్నారు

# ఘనంగా 25వ జాతీయ ఓటర్ల దినోత్సవం



పాలకుర్తి జనవరి 25(వాస్తవ తెలంగాణ): ఎన్నికల ప్రక్రియలో ఓటు వేయడానికి య-ువతను ప్రోత్సహించేందుకు జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటారు.అందులో భాగంగానే పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థిని,విద్యార్థులచే ర్యాలీ,మానవహారం నిర్వహించి,ప్రతిజ్ఞ చేయించిన మండల తహసిల్దార్ . ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు విద్యావేత్తలు ఉపాధ్యాయులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నా

# బి ఎల్ ఎ సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు



పాలకుర్తి జనవరి 25(వాస్తవ తెలంగాణ):ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా గురువారం రోజు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశంకు పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలోపాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార-స్వామి గౌడ్ అధ్యక్షతన పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామాల బి.ఎల్.ఎ లు బయలుదేరడం జరిగినది.

# తెలంగాణ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా జాంబ నాయక్ నియామకం



కొడకండ్ల. జనవరి 25. వాస్తవ తెలంగాణ జనగామ జిల్లా కొడకండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని %ఎదీ%చేస్తున్న డా:బానోతు జాంబ నాయక్ నీ జనగామ జిల్లా అధ్యక్షుడిగా నీయమిస్తున్నట్లు ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగెల నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా డా:బానోతు జాంబ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమం కోసం, వారి సమస్యల కొరకు , వారి అభివృద్ధి కొరకు, ఎస్సీ ఎస్టీ విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, హరిజన గిరిజనుల కోసము అంబేద్కర్ ఆనాడే ఆలోచించి , సమాజం లో గౌరవంగా, ఉన్నత స్థానంలో నిలవాలని ఆశించిన ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీల ఎదుగుదలకు నా వంతు తోడ్పటును అందిస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. నా పట్ల విశ్వాసం ఉంచి నాకు జిల్లా అధ్యక్ష పదవి లో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గారికి మరియు రాష్ట్ర కార్యదర్శి గొంటి రవి గారికి , ఉపాధ్యక్షులు కర్ణకర్ గారికి ఉమ్మడి జిల్లా కార్యదర్శి రాజేశ్ లకు నేను మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు

# విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో డెవలప్మెంట్ డైలాగ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పై అవగాహనా సదస్సు

నెల్లూరు, వాస్తవ తెలంగాణ : కాకుటూరు విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో సర్ సివి రామన్ సెమినార్ నందు డెవలప్మెంట్ డైలాగ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ - ఇంక్లుసివ్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. యం. సుందరవల్లి , విశిష్ట అతిథిగా ఆచార్య కే.సి రెడ్డి ఛాన్సలర్ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్, ఆంధ్రప్రదేశ్ మరియు రిజిస్ట్రార్ ఆచార్య పి రామచంద్ర రెడ్డి పాల్గొనారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. యం. సుందరవల్లి గారు, మాట్లాడుతూ. ఈ రోజు, మేము సమగ్ర విద్య, పారిశ్రామిక అభివృద్ధి మరియు ఏం ఎస్ ఏం ఈ లపై దృష్టి సారించి మేధోపరమైన అన్వేషణ యొక్క ప్రయాణాన్ని ప్రారంభించాము. ఆలోచనలు వృద్ధి చెందుతాయి మరియు దృక్కోణాలు కలిసేటటువంటి సహకారం మరియు ప్రసంగం యొక్క వాతావరణాన్ని పెంపొందించడంలో మా నిబద్ధతను వెల్లడించారు. పారిశ్రామిక అభివృద్ధి ఆర్థిక వృద్ధికి మూలస్తంభంగా నిలుస్తుంది మరియు పెట్టుబడులను ఆకర్షించడానికి మరియు అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలను ప్రోత్సహించడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించడంలో ఆంధ్రప్రదేశ్ గణనీయమైన పురోగతిని సాధిస్తోంది. ఈ రోజు, మన పారిశ్రామిక రంగాన్ని కొత్త శిఖరాలకు చేర్చే వ్యూహాలు మరియు అవకాశాలను మేము ఆసక్తిగా అన్వేషిస్తున్నాము. సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు మన ఆర్థిక స్కేప్‌లో సమగ్ర పాత్ర పోషిస్తాయి, ఉపాధి కల్పన మరియు ప్రాంతీయ అభివృద్ధికి గణనీయంగా దోహదపడతాయి. ఎం ఎస్ ఏం ఇ ల సవాళ్లు మరియు అవకాశాలను అర్థం చేసుకోవడం, వాటి స్థిరత్వం మరియు వృద్ధికి తోడ్పడే విధానాలను రూపొందించడానికి, బలమైన మరియు స్థితిస్థాపక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి చాలా ముఖ్యమైనది. ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ డైలాగ్‌లోని సుసంపన్నమైన చర్చల్లో మునిగిపోయే ముందు, నెల్లూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం యొక్క అద్భుతమైన ప్రయాణం గురించి ఒకసారి ఆలోచించండి. 2008 లో దార్శనిక నాయకుడు, దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి స్థాపించిన ఈ విశ్వవిద్యాలయం ఆరు విభాగాలతో ప్రారంభమైంది. సంవత్సరాలుగా, అంకితమైన అధ్యాపకులు మరియు నిర్వాహకుల మార్గదర్శకత్వంలో, విశ్వవిద్యాలయం 23 విభాగాలు మరియు పరిశోధనా కార్యక్రమాలను కలిగి ఉన్న ఒక డైనమిక్ సంస్థగా అభివృద్ధి చెందింది. నెల్లూరులో క్యాంపస్ కళాశాల మరియు కావలిలో పి జి సెంటర్ దీని పెరుగుదల విద్యావేత్తలకు మించి విస్తరించింది, ఇది భౌగోళిక డొమైన్‌పై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. నాణ్యమైన విద్య మరియు పరిశోధనల పట్ల దాని అంకితభావాన్ని గుర్తిస్తూ, విశ్వవిద్యాలయం ఇటీవలే దాని మొదటి చక్రంలో 3.23 సి జి పి ఎ తో ప్రతిష్టాత్మకమైన ఎన్ ఏ ఏ సి -ఎ గ్రేడ్‌ను సంపాదించింది-ఇది దాని కనికరంలేని శ్రేష్ఠత యొక్క




ధృవీకరణ. వనరుల సమీకరణ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, దాతలు మరియు దాతల నుండి వనరులను పొందేందుకు విశ్వవిద్యాలయం-ప్రారంభించిన ప్రయత్నాలను ప్రారంభించింది. తరగతి గదులు, ప్రయోగశాలలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, అంతర్గత రోడ్లు, సౌర విద్యుత్తు, లైట్లు, వాటర్ హీటర్లు, ఆర్‌ఓల డిజిటలైజేషన్‌లో ఈ వనరులు కీలకంగా ఉన్నాయి. మొక్కలు మరియు ఇతర ముఖ్యమైన సౌకర్యాలు అని తెలిపారు. కార్యక్రమంలో బాగంగా ఆచార్య కే.సి రెడ్డి మాట్లాడుతూ. డెవలప్మెంట్ డైలాగ్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ - ఇంక్లుసివ్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ మరియ - సూక్ష్మ చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలులి అన్న అంశంపై విద్యార్థుల్లో క్రింద అంశాల్లో అవగాహనను తీసుకురానున్నారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా మన రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల కల్పన, నైపుణ్యం కలిగిన వ్యక్తుల తయారీ, ఆర్థిక రంగాల సామర్థ్యం పెంపుకు ఏ రకంగా దోహదపడుతున్నాయి అలాగే స్థానిక అవసరాలకు అనుగుణంగా సూక్ష్మ ,చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు వస్తువులు మరియు వాటి సేవలను అందించడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థల అభివృద్ధికి ఉపయోగపడటంతో పాటుగా ఆర్థిక కార్యకలాపాల వికేంద్రీకరణ ప్రాంతీయ అసమానతలను తగ్గించడంలో ఎలాంటి పాత్రను పరిశ్రమలు పోషిస్తున్నాయి అలాగే వాటి ద్వారా మన రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి వంటి అంశాల పైన మరియు రాష్ట్రంలో పరిశ్రమల ద్వారా ప్రగతిని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని మరియు రాష్ట్రంలో ప్రాథమిక, మాధ్యమిక మరియు కళాశాల విద్యకు సంబంధించి నాడు నేడు ద్వారా మౌలిక సదుపాయాలు, డిజిటల్ తరగతి గదులు, బైజుస్ కంటెంటుతో కూడిన ట్యాబులు, ఐ బి సిలబస్ మరియు ఆంగ్లభాష ప్రయోగశాలలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకొస్తున్న అభివృద్ధి వంటి అంశాలను తెలిచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి. విజయనంద్ కుమార్ బాబు, సమన్వయకర్త ఆచార్య సుజా యస్ నాయర్, ఆచార్య అందే ప్రసాద్, డాక్టర్ టి .వీరారెడ్డి ,డాక్టర్ ఆర్. ప్రభాకర్ ,డాక్టర్ హుస్సేనయ్య, డాక్టర్ మేరీ సందీప, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సాయి స్రవంతి, డాక్టర్ కే సునీత, డాక్టర్ త్రివేణి ,డాక్టర్ గాయత్రి అనుపమ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి పొత్తు ప్రజలే: మైనారిటీ సెల్





రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్ మొహిద్దీన్
ఫోటో రైటప్ : 25జీడీఆర్1 - మాట్లాడుతున్న మగ్దూమ్ మొహిద్దీన్
మేరిగ .

గూడూరు, వాస్తవ తెలంగాణ :గూడూరు : వైసీపీకి పొత్తులు అవసరం లేదని, రాష్ట్ర ప్రజలే వైసీపీకి పొత్తులని ఆ పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండీ. మగ్దూమ్ మొహిద్దీన్ అన్నారు. గురువారం గూడూరు పట్టణంలోని దర్గావీధిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ ఏకమై వచ్చినా జగన్ మోహన్ రెడ్డి వెంట ప్రజలు ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్ని దుష్ప్రచారాలు చేసినా, అసత్య ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రజలు ప్రతిపక్షాల గురించి మీ పొత్తుల గురించి బాగా అర్థం చేసుకున్నారని, కేవలం టీడీపీ నాయకులు లాభాపేక్ష కోసం పని చేస్తున్నారని, జగనన్న ఒక్కడే ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారన్నారు. అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ను ముందుకు తీసుకు పోతున్నారని తెలిపారు. అలాగే ప్రతి పేద వాడి పిల్లల చదువుకు, వైద్యానికి పెద్ద పీట వేస్తూ రైతుల, మహిళల కష్టాలను దూరం చేస్తూ వారికి అండగా నిలిచిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. గూడూరు నియోజకవర్గంలోనూ గతంలో వైసీపీ సాధించిన ఓట్ల కంటే రెండింతలు మెజారిటీతో మేరిగ మురళీధర్ గెలవడం ఖాయమన్నారు. గూడూరు పట్టణ మైనారిటీ అధ్యక్షుడు జహీర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేసిన ఏకైక నాయకుడు వైఎస్. జగన్మోహన్ రెడ్డి మాత్రమేనన్నారు. 175 సీట్లకు 175 సాధించి జగన్ మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మగ్దూమ్, మైనారిటీ పట్టణ అధ్యక్షుడు జహీర్, యువత అధ్యక్షుడు బాబు, కార్యదర్శులు యస్దాన్, జమీర్, షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డి క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేసిన ఏఎంసి డైరెక్టర్ మునీర్.

పీలేరు, జనవరి 25: వాస్తవ తెలంగాణ :గురువారం నియోజకవర్గం స్థాయిలో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరిగింది. అందులో పీలేరు కు చెందిన కబడ్డి జట్టు మంచి ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయికి ఎంపికయింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మైనారిటీ యూత్ ప్రెసిడెంట్ మరియు పీలేరు ఏఎంసి డైరెక్టర్ మునీర్ తన సొంత నిధులతో కబడ్డి జట్టుకు కిట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలుగులోకి తీసుకొచ్చి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో 'ఆడుదాంబిఆంధ్రా' పేరుతో క్రీడా సంబరాలకు శ్రీకారం చుట్టారని అన్నారు. విద్యార్థులు 'ఆడదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన ఊరికి, మన తల్లిదండ్రులకు,అలాగే యువతను, క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కి, ఎమ్మెల్యే చింతలరామచంద్రారెడ్డి కి మంచిపేరు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మురళి మోహన్



రెడ్డి , సచివాలయం సెక్రెటరీ సంయుక్త, వార్డ్ మెంబర్ ఆబీద్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉబేదుల్లా, సాయి, అక్రం, సయ్యద్ బాషా,

# ఇంటింటికి మీ మాట నా బాట



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ తెలుగు :తెలుగుదేశం - జనసేన పార్టీలి ఉమ్మడి కార్యాచరణలో భాగంగా నేడు కర్లపాలెం గ్రామంలో 133వ బూత్లో ఇంటింటికి మీ మాట నా బాట మరియు జనసేన పార్టీ తరుపున జనంలోకి జనసేన కార్యక్రమంలో ఇరుపార్టీల బ్రోచేర్లను అందచేసిన కర్లపాలెం జెడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ,కర్లపాలెం మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిలకల సురేంద్ర బాబు,యూనిట్ ఇంఛార్జ్ ప్రకాష్ రావు,132 వ బూత్ ఇంచార్జ్ వెంకట రామరాజు, ఝాన్సీ, సావిత్రి, వీరాంజనేయులు, ఆశీర్వాదం. జనసేన వీరమహిళలు: ఆకిశెట్టి మల్లీశ్వరి, అడపాల సుధారాణి, తమ్మన మాధురి, అడపాల లత. జనసైనికుడు ఏడుకొండలు %ు% తదితరులు.

# ఆలూరులోప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ కోమలాదేవి.

ఆలూరు జనవరి 25 వాస్తవ తెలంగాణ న్యూస్:ఆలూరు మండల విద్యాధికారి కార్యాలయం నందు (పిడి ఎస్ యు)ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 2024 క్యాలెండర్ ను మంగళవారం స్థానిక ఎంఈఓ కార్యాలయం లో ఎంఈ ఓ కోమలదేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

ఎం ఈ ఓ కోమలదేవి మాట్లాడుతూ పిడి ఎస్ యు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం విద్యార్థుల హక్కుల కోసం అలుపెరగని పోరాటాలు చేస్తుందని విద్యార్థి నాయకులను అభినందించారు అనంతరం పిడి ఎస్ యు తాలూకా ప్రధాన కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ విద్య రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు నిరుద్యోగులకు ఉపాధిని కల్పించాలని పీజీ చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దుచేసి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ యధా విధంగా కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గృహాల్లో వార్డెన్ పోస్టు అన్ని భర్తీ చేయాలని విద్యార్థి విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అమ్మ ఒడి పథకం పాఠశాలలో కళాశాలలో చదివే ప్రతి విద్యార్థికి అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు గోవిందప్ప, మన్సూర్,




రామాంజనేయులు, సీఆర్పీలు. వీరభద్రస్వామి, గాదిలింగప్ప ,రామాంజనేయులు ,(పిడి ఎస్ యు) అధ్యక్షులు దుర్గాప్రసాద్, నాయక్, మధు, మహేష్, శ్యామ్, వెంకటేష్ నాయక్, మారుతి, సిద్ధ, అరవిందు,

# ఆంధ్ర రాష్ట్రంలోవైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.

**ఆలూరు ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె. బాబురావు.**

ఆలూరు జనవరి 25 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు ఉమా కళ్యాణమండపంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తాలూకా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన ఈనెల 29వ తేదీన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశానికి తొలిసారిగా జిల్లాకు వస్తున్న సందర్భంగా ఈరోజు ఆలూరు పట్టణం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆలూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు కె బాబురావు ఈ సందర్భంగా బాబురావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి వైయస్ షర్మిల రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని, కాంగ్రెస్ పార్టీతోనే ఏపీ అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఆలూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వైఎస్సార్ ఆశయాలు షర్మిలమ్మ గారితోనే సాధ్యమని స్వర్గీయ వైయస్ఆర్ గారి కోరిక రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్న కోరికను షర్మిలమ్మ తీరుస్తారని, ఆలూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని వైయస్ షర్మిల కి ఘన స్వాగతం పలికి సభను విజయవంతం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బతుకన్న, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లాజరస్, ఓబీసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, పత్తికొండ





క్రాంతి నాయుడు, ఎస్సీ సెల్ తాలుకా అధ్యక్షులు లింగంపల్లి రామాంజనేయులు, ఉపాధ్యక్షులు ఈరన్న, ఆలూరు మండల అధ్యక్షులు తుంబలబీడు లక్ష్మన్న, దేవనకోండ మండల అధ్యక్షులు నేలతలమర్రి వెంకప్ప, చిప్పగిరి మండల అధ్యక్షులు డేగులపాడు మంజునాథ్, హలహర్వి మండల అధ్యక్షులు పరదయ్య స్వామి, సీనియర్ నాయకులు కరెంటు గోవిందు, చిప్పగిరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఖాజీపురం రాంబాబు, హలహర్వి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు విజయ్ కుమార్, ఆలూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరకుమార్, దేవనకోండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోనాల బాలకృష్ణ, ఆస్పరి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లక్ష్మన్న, ఆలూరు తాలూకా యూత్ కాంగ్రెస్ నాయకులు చిప్పగిరి వినోద్ కుమార్, హులేబీడు సంజప్ప, ప్రధాన కార్యదర్శి నగరడోణ శ్రీరాములు పాల్గొన్నారు.

# పృధ్వి న్యూస్ 2024 క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ జనవరి 25వాస్తవ తెలంగాణ:న్యూస్ :ప్రజలకు ప్రభుత్వానికి మీడియా సంస్థలు వారిదిగా ఉండాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు పృథ్వి న్యూస్ దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి మసూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి. సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర సెక్రెటరీ రాపోలు లింగస్వామి. పృధ్వి దినపత్రిక అసోసియేషన్ ఎడిటర్ పగడాలు దేవయ్య. తదితరులు పాల్గొన్నారు.



# నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవము

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ తెలుగు :కర్లపాలెం మండలం బక్కావారిపలెం గ్రామంలో రక్షణ సైన్యము నూతన దేవాలయ ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం బాపట్ల మండలం మరుప్రోలువారి పాలెం గ్రామంలోని క్రీస్తు లూథరన్ దేవాలయం ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.



Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028